# [illegible]

"నల్లని మేఘ శకలాలను పోలిన ఆ కురులు—రెండు దేశాలమధ్య సరిహద్దులా పాపిడి—ఉండీ, లేనట్టుండే ఆ నడుము...దివ్యశిల్పమా...మదీయ కల్పనా..."

విష్ణుకుమార్ నోటివెంబడి మాటలుగా రాలిన ఆలోచనలు అవి.

"తన విమర్శలను వ్యతిరేకించేవారిని నాన్నగారు..." అని వసుంధర అనుమానం.

వేరొకచోట—

"ఆ టీచరమ్మ మొహాన్నైపు చూస్తారేం?" వెంకట నరసమ్మ ప్రశ్న.

"నీకింకా ఆడగుణం పోలేదే నరసూ!" నెరసిన మీసాల క్రింద నవ్వుతో హారనాథం సమాధానం.

కాని అయ్యగారి కాలపాలెం కథ?

మరొకచోట—

"అయితే రేపుదా మనం కలిసి మావూరు వెళ్ళి అక్కడ ఆస్తినంతా డబ్బుగా మార్చివేసి మీ ఊరికి వచ్చేస్తాము—"

"మరి మీ తెలుగుకూడా మార్చివేయాలి?"

"వేదా! నువ్వుదాన్నిమార్చుమీ!" పళనిస్వామి ప్రార్థన.

---

"ఆయితే భద్రాచలం వచ్చినట్లేనా!" అని ముప్పై ఎనిమిదేళ్ళ ముత్తైదువ వెంకట నరసమ్మ కాళ్ళు జాపుకుని పెద్ద ట్రంకుమీద కూర్చుంటుండగా—

ఆమె కుమార్తె—ఇరవై ఏళ్ళ మెరుపుతీగ వసుంధర—అప్పుడే స్టేషన్ విడిచి వెళ్తున్న పాసింజర్ బండి వైపు చూస్తూండగా—

వసుంధరకు కాబోయే మొగుడికి, బావమరిది కాబోయే విరించి (సెకండ్‌హాండ్) ప్రక్కన ప్లాట్‌ఫారంమీది విరగపూసి వైపు చూస్తూ, లాలాజలం అనబడే చొంగ కార్చుతోండగా—

"క్యారేజా'—'గాడిలాలా'—'మార్‌లేదా'—వంటి కాలక్షేపాలు ఎడాపెడా విసురుతూ, మాట బకడూ, బుక్కా ఇంకోడూ, చిన్న ట్రంకును ఇద్దరుగా కూలీలు లాగుకోగా మిగిలిపోయిన పెద్ద హోల్డాల్ మీద కుడిపాదాన్నివుంచి, ఎడమ పాదాన్ని ఎక్కడ పెడదామా అని, వసుంధరా ప్రకటిత్యం నాన్న, ఎల్—ఎడ్—టీ పెన్షనర్ ఆన్—ఓక్ హారనాథంగారు ఆలోచిస్తుండగా—

ఆంధ్ర దేశానికి చెందిన ఆ కుటుంబపు—మొదటి సెలవుల యాత్రలో—ఒక ముఖ్య ఘట్టం మొదలయింది.

* * *

శ్రీ సీతారామస్వామి దేవాలయంలో గర్భగుడి ప్రక్కగోడమీద 'అత్యద్భుత ప్రావీణ్యంతో చెక్కబడిన మహిషాసురమర్దన దృశ్యంలో లీనమయ్యారు హారనాథంగారు.

"అంధ్రకేశ మహోత్సాహ కారణాయై నమః ఓం, ఐం, హ్రీం, క్లీం, మహోత నటన యుక్త...మహోత యుక్త నటన....యుక్త మహోత నటన .... మహోత యుక్త....మహోతయుక్త....అంధ్రకేశ మహోత్సాహ" విరిగి పోయిన గ్రామఫోను రికార్డులా అలా మహోత్తర నామాలతో తర్వాతిదాని కొట్టుకుంటూ, తన అన్న ఎవరయినా గమనిస్తారేమో నవకాయింది! చూసి, మళ్ళీ "అంధ్రకేశ మహోత్సాహ కారణాయై" అని మెల్లిదిగా గొణగడం మొదలెట్టింది వెంకట నరసమ్మ.

తన ప్రక్కన నిల్చుని తమ్ముడు కూడా చూస్తున్నాడన్న విషయం మరిచిపోయి రతి మన్మథుల కుడ్యచిత్రం తిలకించడంలో నిమగ్న అయింది వసుంధర.

"కాంప్లెక్స్ హో... ఫ్ మందిర్ కే...."

గతుక్కుమని తిరిగి చూశారు హారనాథం. ఎగ దువ్విన క్రాఫు, మీగట్టు కాల్చిన పెదవులు, చాతీ ఆచ్ఛాదనమైన కోటు ఒకటి నిల్చునివుంది.

[illegible] అయిదారు క్షణాలలో నిమగ్నులయ్యారు హారనాథం.

"ఐ—యామ్—గ్రేట్....ఫుల్ పర్మిషన్....గివ్.... ఓన్ థీస్...." హారనాథం జేబులోనుంచి కళ్ళజోడుతీసి తగిలించుకుని ఒక్క క్షణంసేపు తీక్షణంగా 'ఒరిజినల్' హారుడికి నాథుడిలా చూడబోయేసరికి గ్రుడ్లు గ్రుడ్లు పోజరయ్యాడు—

—"నల్లని మేఘశకలాలను పోలిన ఆ కురులు—రెండు దేశాలమధ్య సరిహద్దులా పాపిడి—ఉండీ, లేనట్టుండే ఆ నడుము..దివ్య శిల్పమా . మదీయ కల్పనా...." మొదట స్వగతం క్రింద ఉద్దేశించబడినవే అయినా ఈ ఆలోచనలు మాటలయి విష్ణుకుమార్ నోటవెంబడి జారినాయి

ఉలిక్కిపడి వెనక్కు తిరిగింది వసుంధర.

తమ్ముడిని లాక్కుని దురదుర అమ్మవున్న వైపు నడిచింది—అదీ అప్పుడే "అంధ్రకేశ"నుంచి బయట పడింది—అమ్మగారి చేతిలో పెద్దవి మూతు, చిన్నవి అయినా చెడు ఎవరికీ దక్కని కేటంతా ఈ తరాల ఆయుధాలున్నాయని తెల్సుకున్నారు, హారనాథం....

....అందరూ కలిసి గర్భ గుడిలోకి వెళ్ళారు.

"శివారాధనా — అష్టోత్తరమా....సహస్రనామమా —?" అని అడిగాడు దేవుడి ప్రతినిధి... పూజారి—వస్త్రం జారుతూ.

"అష్టోత్తరం !" అన్నారు హారనాథం వస్త్రంతో తమలపాకులు, కొబ్బరికాయ వగైరా వుంచుతూ.

బయట వెలుగురతున్నా లోపల చీకటి. ఆ చీకటిని చీలుస్తూ ప్రమిదలూ, దీపపు వెన్నెలలూ, తట్టడి రేకులు పొడిగిన తలుపుల కటకటాల మధ్య లోకంలోనాటిలా పూజారి. ఫ్లిక్ లైటింగ్ తత గతిలా మంత్రాలు—వేడి—చెమట—పువ్వులు పొగ గంధం—కర్పూరం అగరు వత్తులు—ఒలిచిన అరటి పండ్లు, కొబ్బరిచిప్పలు అన్నీ కలిసి అదో రకం వాసన ! వాతావరణం....

"ఓం—ఐం, హ్రీం!" అని పూజారి అందుకోగానే 'అమ్మయ్య...'అంధ్రకేశ' తర్వాతి మంత్రమేమిటో జాగ్రత్తగా విని తెల్సుకోవాలనుకుని చెవులు రిక్కించి వినసాగింది వెంకటనరసమ్మ.

"పీకి పీక తరగా....కొవ్వొత్తులో ఆగని మొఖాన్ని పోరాటం—ధన్యం వీడికి పాపలాకన్న ఎక్కువ ఇవ్వడు—అది అష్టోత్తరంకాదు మరోకటికావి !" అనుకున్నారు హారనాథం.

"అక్కయ్యా ! ఆ గంటలు మోగిస్తాను... నన్ను పైకెత్తవే" అని పైకి చూపిస్తున్నాడు చక్రవర్తి. "ష్" అని నోటిమీద వేలుంచి మందలించింది వసుంధర.

"విరిసీ విరియని గులాబి పువ్వులాంటి ఆ పెదవుల మీద—ఆ వేలు వెన్నెల కిరణంలా ఎంతందంగా వుందో !" అని అనుకున్నది—విష్ణుకుమార్ మనస్సు.

"టాప్" మంది కొబ్బరికాయ.

"ఏమండీ మీరు చెప్పింది లలితాష్టోత్తరమేనా"—అని పూజారిని అడిగింది వెంకట నరసమ్మ. అరగాడు 'అంధ్రకేశ' ఎప్పుడు దాటాడో కనుక్కోలేకపోయిన ఆమె—దిగవలసిన స్టేషను దాటిపోయిందర్వాత మేలుకున్న ప్రయాణీకురాలయింది.

"ఈ కొబ్బరికాయ చెడిపోయింది—" అన్నాడుపూజారి, హరనాథం వైపు—'మీరే ఈ కాయ చెడిపోవడానికి కారణమ'న్నట్టు చూస్తూ.

"ఈ కాయకు ఆరణాలు పుచ్చుకున్నాడు !"హరనాథంగారి ఫిర్యాదు.

గడపమీద ఎత్తుగా నిలబడి చెమట తుడుచుకుంటూ అడిగాడు పూజారి—"ఇప్పుడెలా ?"— "ఇదిగో—ఈకొబ్బరికాయను కొట్టండి"విశ్వముందరికి వచ్చాడు తన చేతిలోని కొబ్బరికాయ నిస్తూ.

"అరెరె — మీరు తెచ్చుకున్నది—" అనలేయారు హరనాథం.

"ఫరవాలేదండీ—దేవుడి ఎదుటమన అందరంఒకటే కదా—" నెయ్యివరహాల చిరునవ్వొకటి వెలిగించి, హరనాథ్ గారు ఆ క్షణాన కావాలంటేలారీలమీద కొబ్బరికాయలు తెప్పించి రానుబుపోయిస్తానన్న ధోరణిలో మాట్లాడాడు—మూడో సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థి విశ్వకుమార్.

"సరిగ్గా సమయానికి వచ్చావు నాయనా ! లేకపోతే ఇప్పుడాయన బయటికి పోవలసివచ్చేది—"అని కృతజ్ఞత తెలిపింది—'ఎటూ' 'అ(ఫకేక' పోయిందిలే'—అని తొంగిచిన వెంకట సరసమ్మ.

# వాకాటి పాండురంగారావ్



కొబ్బరికాయ కొట్టి, నైవేద్యంపెట్టి, కర్పూర హారతి పళ్ళెం పట్టుకొచ్చాడు పూజారి.

అందరూ తలో నాణెమువేసి కళ్ళు కద్దుకున్నారు. వసుంధర హారతి పళ్ళెంలో బేడ కాసు వదేసింది. అర్థ రూపాయ వదేసి ఆ బేడని తీసుకున్నాడు విశ్వ !

—ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రక్కన కూర్చుని ప్రసాదాన్ని పంచుకుంటున్నారు.

"ఇక్కడినుండి విధుర పోవాలని మా ఉద్దేశం" అన్నారు హరనాథం.

"ఓహో ! బావుంది....దారిలో ఆ బ్రిడ్జిమీద వెళ్తూ వేగవతి నదిని చూస్తుంటే ఒళ్ళు పులక రిస్తుంది—"

ఒక్క నిమిషం గాఢంగా ఆలోచించి పలికాడు హరనాథం—"అబ్బాయ్—ఈ కాలపు విద్యార్థులో లేవ నుల్చా—"

"ఏమండీ—?" అన్నాడు విశ్వ తన కోపతి జరి అంచుకు గోటితో ఇస్త్రీ చేస్తూ.

"కట్టూ బొట్టూ మాత్రమే కాక, దేవుడని తీర్థమని బయలుదేరడం విషయం చెబుతున్నానోయ్....ఎంత సేపూ ఆ ఫ్రింబెడ్ చొక్కాలతో రోడ్డప్రక్కన నిల్చుని, పీరల్నిచూసి ఈల వేయడం, ఆ తర్వాత మేజిస్ట్రేటుకు సమాధానం చెప్పుకోవడం, లేకపోతే—నేర్పిరళ్ళు కావడం పెట్టించుకోవడం, సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు కట్టడం ఇదేగా నుత కుర్రవాళ్ళ పురుషార్థాలూ—"

# సాప్తపదీనం

శ్రీస్తంభంవార నిల్చుని—నవ్వుతూ, క్రింది మెట్లమీద నిలిచి నాక్కి పెడుతున్న వసుంధరను గమనించి పలికాడు విష్ణు—

"పెద్దవారు కదండీ—అందుకని అలా అన్పిస్తుంది....అలాగని కుర్రవాళ్ళలో జాస్తిగా దోషం లేదనడంలేదు లెండీ—"

"ఆ.... అమ్మాయిలు మాత్రం ఏంటిసి పోయారు నాయనా! మొహానికో రంగూ, పెదాలకో రంగూ పూసుకుని దేవతా వస్త్రాలు ధరించి మగరాయుళ్ళలా తిరగడంలేదూ—అంతా అలాగే వుంది...."— ఇది వెంకటనరసమ్మగారి నోటిలోని కొబ్బరి ముక్కలను దాటుకు వచ్చిన అభిప్రాయం.

"మరి ఇప్పుడో—?' అన్నట్లు విష్ణు చూసిన చూపుకు, వయ్యారంగా తిప్పిన వసుంధర మెడ కన్పించింది.

హరనాథంగారు విద్యార్థులమీదనుండి ప్రభుత్వం మీదికి దూకారు—

"ఏం....మా రోజుల్లో తిండి బట్టా లేవుటోయ్ ?....చైనా వాళ్ళను చూసి నటీ, జపాను వాళ్ళను చూసి పొగాకూ పెంచామా ?....ఈ విస్తరణ ప్రణాళికలు లేకపోతేనేం విస్తరింతా పెట్టుకుని మేము తిని నలుగిరికింత పెట్టలేదూ ? నందే కొలూ, సంపాదకీయాలు లేకుండా అందరూ కలిసి ఒక కుటుంబం వారిలా పని చెయ్యలేదూ ? ఈ సహకారమేమిటి, ఈ సిద్ధాంత మేమిటి ?.... ఒకింట్లో నలుగురుంటే నలభై రెండు దారుల పోతామనే ఈ పిదపకాలపు రోజుల్లో నలభై కోట్ల మంది మధ్య సహకారం ఎలా వస్తుందీ—

"హరనాథ్ గారూ! ఆ రోజులు వేరండీ! అప్పుడు జనాభా తక్కువ.....ఇప్పుడు...."

"....మాట్లాడితే జనాభా, జనాభా అనేస్తే కేమిటోయ్ ?....మా అమ్మమ్మకుముందు — మా ఇంట్లో అందరు ఆడవాళ్ళూ తొమ్మిది మందికి తగ్గకుండా పిల్లల్నెత్తుకున్నవారే ! ఈకాలంలో అటువంటి తల్లులేరీ....? అంతా వుత్త హంగామా, అంతే.... 'కంచు మోగినట్లు'—అన్నారు పెద్దలు. మొత్తంమీద ఈ సహకారంపిచ్చి మమకారం ఒక వికారంలా తయారవుతూంది. గాఢాంధకారంలోకి లాక్కెళ్తూంది—"

విష్ణుకుమార్ చెవులు ఈ మాటల్ని వింటున్నా, కళ్ళు—అమ్మతో కలిసి కోనేటివైపు వెళుతున్న వసుంధరమీద నిలిచాయి....

"నమస్కారమండీ పిన్నిగారూ !" కోనేటిలో కాళ్ళు కడుక్కుని వెంకట నరసమ్మ తిరిగి చూసే సరికి తెల్లటి చీరతో, పెద్ద కుంకుమబొట్టుతో ఒకావిడ నిల్చునుంది. "నాతి వెళ్ళారండీ—మేమూ మొన్నే పెళ్ళిళ్ళు కదా అని తమ్ముడితో కలిసి యాత్రలకు బయలుదేరాము. కాని దారిలో వాడు వెంకటాచలం వుండిపోయాడు—"

"అలాగా....ఏ వేరేమిటి తల్లీ ?"

"వేదకుమారి—అంటారండీ....అక్కడవున్నవారు మీ అమ్మాయేనండీ ?"

కాళ్ళ దూరంలో నిల్చుని—మధ్యాహ్నపు సూర్యుడి కిరణాల స్పర్శకు కోనేటి కన్న తనువు పులకరించగా [illegible] విష్ణు విష్ణు అలా

అద్దాలలోని ఇంద్ర ధనుస్సులను చూసి మురిసి పోతున్న వసుంధర దృష్టి ఇటు మళ్ళిన క్షణాన్నే వాళ్ళమ్మ పిలిచింది....—

"—వూరు...అబ్బే...ఇంకొంచెం....ఇంకా కొంచెం ఎత్తండి...ఆ....అదీ, అబ్బో....ఎన్ని కాయలు ఎన్ని కాయలు ఉండండి ఒక్కొక్క నిమిషం....."

చిరంజీవి చక్రవర్తి చిన్నసైజు చక్రవర్తియై విష్ణుకుమార్ భుజాలమీద ఇటూ అటూ పాదాలుంచి రెండు చేతులతోనూ జామకాయలు కోస్తున్నాడు.

వసుంధర, వాళ్ళమ్మ, వేదకుమారిల స్వరాలు విన్పించాయి.

"ఇవా తింటవా ?"

"ఉండండి ! ఇంకా రెండు కావాలి....ఆ....ఆ అమ్మయ్య ! అయిపోయిందండీ....!"

> ఉపాధ్యాయుడు—ఏమి రా గోపీ, లెక్కలేనన్ని పర్యాయ పదాలు ఉండగా అన్నిచోట్లా స్త్రీ అనే వ్రాశావేమి రా?
>
> గోపీ—నాకు స్త్రీ అంటే ఇష్టమండీ.
>
> —అంజే గోపాలకృష్ణ (రాజమంద్రి)

విష్ణుకుమార్ గరుడాళ్వార్ పోజు మానేశాడు. జామకాయలతో ఉబ్బిపోయిన తన లాగు జేబుల మీద చేతులుంచుకుని అన్నాడు చక్రవర్తి—"ఎంత మంచి వారండీ మీరూ ?"

"ఆమాట అందరూ అనాలి నాయనా—" అన్నాడు విష్ణు మెడ బెణికిందేమోనని పరీక్షించుకుంటూ.

"ఏమన్నారండీ....!

"అబ్బే....ఏమీ లేదే—"

—"ఒరేయ్ చక్రవర్తి ! ఏమిటా వెధవ పని ? అ.... నీకన్న పెద్దవాళ్ళమీద నువ్వెక్కి నిల్చోవడం—తప్పుకాదూ—" అని మందలించింది వెంకట నరసమ్మ.

"అబ్బ ! మే మిద్దరం ఎంతో సరదాగా...." అనబోయాడు విష్ణు.

వేదకుమారి విష్ణునుచూసి "ఈయన మీ అబ్బాయేనండీ ?" అని వెంకటనరసమ్మ నడిగి జవాబు వింటున్న కాలంలో—తమ్ముడిని చూసి "ఇలా దొంగతనం చేయవచ్చునటరా ? అందులోనూ దేవాలయంలో ?" అన్న వసుంధరకు—"ఇదేం జామకాయ లేమిటి ! అంతకన్న ముఖ్య మయిన వాటినే దొంగిలిస్తున్నారు ! అందులోనూ దేవాలయంలో—!" అన్న సమాధానం విష్ణునుండి రావడం జరిగింది......

"ఒహో !" అన్నారు హరనాథం. పది హేను నిమిషాలలో ఆయన 'ఒహో' అనడం—అది ఆరవ సారి.

"మా సేతుకుదా వస్తేరంటే నిండా బోడూగు గోపురాలు ! కొన ఎత్తుండును....దాన్ని చూస్తేనే కుంబిడుతుము—"

"ఏమిటీ ?"

"కుంబిడుతుము-అట్లంటేనమస్కారంచేస్తుం."

"ఉరెట్టుకోక పొయ్యారురా !' అనుకున్నారు హరనాథం—ఉళుందుపాళెం పళనిసామి లావుపాటి మెడ వైపు చూస్తూ.

"అయితే అర్నాథంగారూ ! మీ రిక్కడ్నుంచి విధుర పోవాల్సి వుంటిదా ?"

"అదిగో మా వాళ్ళు వస్తున్నారు. అందరం కలిసి ఆలోచించుకోవాలి !"

"నిండా సరిదా—"

వెంకట నరసమ్మ—హైస్కూల్ టీచర్ వేదకుమారినీ, హరనాథం—కంట్రాక్టర్ పళనిసామినీ పరిచయం చేశారు.

"భగవంతుడి లీల చూడండి ఇందరిని కలిపాడు! అంతా ఆ తల్లిచలవ!" అంది వెంకటనరసమ్మ.

"ఇది మీకు....ఇది మీకు....ఇది మీకు...." అంటూ అందరికీ జామకాయలు పంచుతున్నాడు చక్రవర్తి.

"మా కోయముత్తూర్‌లో ఈ గొయ్యాకాయలు నిండా విశేషం !—" అని తన చేతిలోని జామకాయను కొరికాడు పళనిసామి.

"ఒరేయ్.....నీకిన్ని కాయలు కొనడానికి డబ్బెక్కడిదిరా ?" అన్నారు హరనాథం తమ అబ్బాయిని చూసి.

"కొనలేదండీ.....'దొంగలించాము'...." అన్నాడు విష్ణు నవ్వుతూ. వసుంధరకు కోపం వచ్చింది; పోయింది కూడా—

"అది కాదు నాన్నా. మరేమో—అక్కడ పెద్ద జామ చెట్టుంది—దాన్నిండానేమో బోలెడు కాయలున్నాయి—కోసుకుందామంటే నాకేమో అందలేదూ—అప్పుడేమో ఈయనేమో నన్ను పైకెత్తితే నేను కోశానన్న మాట—"

"అది భడవా !....మా వాడికింత చనువివ్వకూడదబ్బాయ్ విష్ణూ !....అయితే ఈ సాయంకాలం, కాకపోతే రేప్పొద్దున ఇక్కడినుండి బయలుదేరుతున్నాం మేము..మీ ప్రోగ్రామేమిటి ?"

"మీ కభ్యంతరం లేకపోతే మీతోబాటు విధుర వచ్చి, అటునుండి గుంతకల్లు వైపు వెళ్తాన్నేను—"

"అబ్బే, అభ్యంతరమేముంది నాయనా ! తప్పకుండాలా !"

"నాన్నా మనతోబాటు వేదకుమారి కూడా వస్తారట !" అంది వసుంధర.

హరనాథం వేదకుమారివైపు చూశారు. ఆమె మెడ ఖాళీగా వుంది. కాని నుదుటిమీద పెద్ద బొట్టుంది. ఒక్క క్షణం ఆగి—"అలాగే నమ్మాయ్ వీకూ వూసుపోతుంది—" అన్నారు. ఆ ప్రకటనకు ఉత్సాహానికి [illegible] విష్ణు.

(ఇంకా [illegible])

"అయితే విధుర పోతుమా....దానికి ఒక నదిని దాటవలెకదా—" అన్నాడు పళనిసామి.

"అవుననుకోండి—ఇప్పుడు ప్రవాహం ఎక్కువ గనుక పడవలు పోవు. బస్సులే శరణ్యం !" అన్నారు హరనాథం.

"కాని హరనాథంగారూ, ఈ సీజన్‌లో ఇక్కడికి ఎక్కువ మంది యాత్రికులు రారట....అంచేత ఒక్కటే బస్సు తిరుగుతుంటుందిట. ఆ ఒక్క బస్సు కూడా చెడిపోయిందని దేవస్థానం ఆఫీసులో చెప్పారు...." అన్నాడు విష్ణుకుమార్.

"అయ్యో...ఇప్పు డెలా మరి ?" వెంకట నరసమ్మగారి గుండె గతుక్కుమంది.

"దాదాపు పది మైళ్ళు నడిచి వెళ్లి కామరాజు పేట చేరితే అక్కడినుండి విధురదాకా బస్సు లుంటాయటండి—"

"బాబోయ్ !" అని నాజూకుగా విస్తుపోయింది వేదకుమారి. పళనిసామి గొంతులో జామకాయ ఇరక్కుంది.

విష్ణు ఇంకా చెప్పాడు — "నడవలేకపోతే గుర్రాలమీద వెళ్ళొచ్చుటండి—"

"ఏమిటీ ?" హరనాథం

"వ్వాట్ !"—వేదకుమారి.

"గుర్రాలే !! సవారీయే !!" ఎగిరి గంతేశాడు చక్రవర్తి.

"అవునండీ—గుర్రానికి అయిదు రూపాయలు అద్దె ఇస్తే చాలుట....దానిమీద జీనూ అదీ వేసి చక్కగా తయారు చేస్తారుట....ప్రతీ గుర్రంతో బాటు దానిని నడిపిస్తూ ఒక సారధి కూడా వస్తాట్ట."

"ఓహో !" అన్నారు హరనాథం.

"ఇంకో వారందాకా బస్సులుండవేమోనటండీ... గుర్రం వద్దంటే నడిచి పోవల్సిందే !"

"అమ్మయ్యో...నడవడమే—!నాచేతకాదు బాబు—కావాలంటే ఈ వారం రోజులూ ఇక్కడేవుండి పోతాన్నేను—" అంది వెంకట నరసమ్మ—అప్పటికే పదిమైళ్ళూ నడిచినంత బలహీనంగా—

"ఒక్కవారం ఇక్కడ వృథాగా వుండడం ఎందుకమ్మా ?" అంది వసుంధర.

"ఇంత దూరం నడిస్తే ఏ నాలుగో మైలురాయి దగ్గరో రాలిపోతానే అమ్మాయ్ !"

"ఛ....ఏమ్మాటలవి—" అని మందలించి హరనాథ్ ఇటు తిరిగారు. "అబ్బాయ్ — విష్ణూ ! అయితే నడకో, లేక గుర్రమో తప్ప మధ్యేమార్గం లేదంటావు కదూ—"

"—విధుర పోవాలంటేనూ—"

"ఇంత దూరం వచ్చి—చరిత్రాత్మకమయిన—ఆ వూరిని చూడకుండా వెళ్ళడం ఎలాగండీ ?—" అంది వేదకుమారి విష్ణువైపు చూస్తూ.

"సత్యం ! నిండా సత్యం !" అన్నాడు పళనిసామి వేదకుమారితో ఏకీభవిస్తూ—

"అయితే ఏమంటావు వరుసూ ?....నువ్వే అమ్మాయ్.... ?"

"నేనయితే నెమ్మదిగా నడవగలననుకోండి.... కాని మొత్తంమీద మనకు వాహన యోగం తప్పేట్టు లేదు నాన్నా !"

"సరేనోయ్ విష్ణూ....ఇంతదూరంవచ్చి రోకటిపోటుకి వెనక్కు తియులేముగా !"

"అయితే మేముదా గుర్రాన్ని మాట్లాడి వస్తాము—రాప్పా విష్ణూ !" అని లేచాడు పళనిసామి....

—"అయితే పళనిసామిగారూ ! మీ అణ్ణామలై యూనివర్సిటీ ప్రాంగణంలో మీరు కట్టిన బి. ఏ. పరీక్ష ఫీజులతో ఒక స్తంభం లాటిది కట్టివుంటారేమో కదూ —?"

"హిహిహిహి !....ఏం చేస్తుంబా విష్ణూ ! ఆ వెధవ ఇంగ్లీషుకీ మనకూ పడలే...."

"ఇదిగో ఇక్కడే మనం వాహనాలను కుదుర్చుకోవాలి—"

"మొత్తం ఆరయితే చాలునుప్పా—"

"ఆ కుర్రవాడో ?"

"మనందా ముగ్గురం మగవాళ్ళం వుంటమే—రవంత రవంత సేపు ఎత్తుకుని వూడుస్తాము—"

"వాడిని ఎత్తుకు వూడిస్తే వాళ్ళ నాన్న మిమ్మల్ని ముందు పాతేస్తాడుగాని సోదరా ! మా తెనుగును మాత్రం వూడ్చేస్తుంటివి ప్రస్తుతం—"

"హిహిహి !....ఏమోబా....మా తాతగారిది రాజమండ్రిదా... నిండా నాళ్ళనుండి అరవదేశంలో వుంటిమి ! ఏం చేస్తము...."

"సరేలెండి ఇదిగో వీళ్ళతో బేరమాడుదాం.... మొత్తం ఏడింటిని తీసుకుందాం అద్దెకు...."

—జీవితాలతో మొదటిసారిగా చిరంజీవి చక్రవర్తితో సహా వాళ్ళుడుమంది గుర్రాలెక్కగా— 'రవి తేజములరగ' అశ్వదళం బయలుదేరినట్లయింది. మౌనంగా నడవ గలిగిన శిల్పాల్లా, ఏడుగురు సారథులు ప్రక్కన నడవడంతో కాల్బలం కూడా చేరినట్లయింది....

—హరనాథం దంపతులు కాస్త వెనకపడ్డారు.

"ఆ...ఆ....అయ్యో...అమ్మ తల్లీ...భ్రమరాంబా ఎంత పని చేయించావే తల్లీ... ఇంత యాత్రలూ చేసి.. ఈ ఖర్మేమిటే లలితమ్మ తల్లీ...." ఒక్కొక్క కుదుపుకు ఒక్కొక్క ఎముక విరిగిపోతూన్నట్లనిపించింది వెంకట నరసమ్మకు.

"ఛా....వూరుకోవే ! మరీ అంతలా ఇదయిపోతే ఎలా....వసుదేవుడంతటివాడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడుట...."

"ఏడిశాడు చవట దద్దమ్మా!...అబ్బ! అయ్యయ్యో ఇదేదో జారిపోతూందండోయ్. భగవంతుడా ! ప్రాణాలతో ఆ విధుర చేరుకుంటానా తండ్రీ...."

"ఏమీ పరవాలేదమ్మా....దైవ దర్శనంకోసం కష్టాలు పడితే పుణ్యంచా వచ్చును"— అంటూ ఆ ప్రక్క చేరాడు పళనిసామి.

"ఏం పుణ్యమో నాయనా—! చేసిన పాపమయినా కాస్త తగ్గుతుందేమోననే ఈ ఆవేదన....బాబోయ్... ఇదేం జంతువురా తండ్రీ....కొంపతీసి కాపగస్తుడయిన రాక్షసుడు కాదు కద...."

"హిహిహి !....శాంతంగా వుండండి అమ్మనీ.... ఏమయ్యా ! గుర్రమాయనా ! అమ్మగారుదా అవస్థ పడుతుంది—కొంచెం నిదానంగా నడిపించుమీ—"

పళనిసామిగారి పర్యవేక్షణక్రింద సాగింది వెంకట నరసమ్మగారి వాహనం....ఈ సందర్భంలో హరనాథంగారి అశ్వరాజం కాస్త చురుకుగా నడిచింది.

"ఓరేయ్.... చక్రవర్తీ....నెమ్మదిగా పోనీయి...






RATNAM'S N-OIL

అంగసరములు బలహీనతి చెంది, చిన్నదనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం|| ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అరంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక్ పేటబిల్డింగ్స్, ఆజంపూరారూట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

హోమ్ సినీప్రొజకర్ 15రు/లకే



అద్భుతమైన గృహవినోద సాధనము కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజక్టరులో మీ యింటియందే చూడండి. ఇది టార్చిలో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటిలో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ|| ఫిలిం 4' × 3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్సు స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/ 60 అ|| ఫిలిం & 4' × '8 సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (Regd.)
2194 Kalyanpura, Turkman Gate (12)
DELHI-6.



ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ  సికిందరాబాదు




# సాప్తవదీరం

వెధవా పడితే పళ్ళూడతాయి. ఏయ్ అబ్బాయ్.... వాడి గుర్రాన్ని. " అని మందలిస్తూంది వసుంధర

"కుర్రవాడికి సరదాగా వున్నట్లుంది—పోనివ్వండి వసుంధరాగారూ !" ఆమె ప్రక్కకు వచ్చాడు విష్ణు.

"ఇందాక—పొద్దున నామీద కోపం వచ్చిందేమో మీకు—?" అన్నాడు అనునయంతో.

"ఎప్పుడూ—ఎందుకూ ?" అన్నట్లు చూసింది వసుంధర

"అదే మిమ్మల్ని చూడగానే ఏదేదో వాగేశాను. ఆ రతీ మన్మథుల శిల్పం దగ్గర...! దయచేసి అపార్థం చేసుకోకండేం ."

వేగంగా వచ్చి చేరింది వేదకుమారి. "ఏమండోయ్....విష్ణుకుమార్‌గారూ—" అంటూ

పటపట పళ్ళు కొరికాడు విష్ణుకుమార్ పెదవులు మూసుకునే—

"జంతికలు నములుతున్నట్లున్నారే—" అని తొంగి చూసింది వేదకుమారి.

"అబ్బే కాదండీ ! వేయించిన అటుకులు. !"

"ఒహో ! అటుకులా....! అటుకులంటే నాకెంత ఇష్టమనుకున్నారూ" అని నవ్వింది వేదకుమారి అతి సమ్మోహనంగా—ఆమె మొహంమీది ముడతల్ని ఇస్త్రీ పెట్టడానికి చిన్న ఇంజను కావాలేమో నవ్వించి నవ్వాడు విష్ణుకుమార్ .వేదకుమారి సగర్వంగా చూసింది వసుంధర వైపు.

ఎందుకయినా మంచిదని వెనక్కు తగ్గాడు విష్ణు. అతడిని కలుసుకొన్నారు హరనాథ్ .

"చూశావా ! అబ్బాయ్ !. మీరిన్ని రైలింజన్లూ విమానాలూ కనిపెట్టారా.. ? ఆఖరి కివ్వాళ అవన్నీ పనికిరాకుండాపోయి మన పూర్వీకుల రోజుల వాహనమే శరణ్యమయింది. ఎంతయినా ఈ గుర్రపు స్వారిలోవున్న రాజసమూ, ఠీవి ఇంక దేనికీ రావోయ్... ఎన్ని ఎలెక్ట్రిక్ దీపాలున్నా, చిన్న ప్రమిదకున్న అందం వస్తుందా—ఊహు. మన వారసత్వం, మన నాగరకత—అంటే మీ కుర్రకారంతా చులకన చేస్తారోయ్ ..."

విష్ణు నవ్వాడు.

"అలా నవ్వేసి వూరుకోకూ ! ఏ విషయం తీసుకున్నా ఈ పాడు 'ప్రగతి'వచ్చి మనల్ని అధోగతికి తీసుకువెడుతూందోయ్ ..పాతది ఏదయినా శితకన్ను వేయడం, కుహనా విమర్శ చేయడం పెద్ద రివాజయిపోయిం దీరోజుల్లో...."

"అబ్బే అలా అందరూ "

"ఇదిగో....నా మాటకు అడ్డు చెప్పకు .. నువ్వెన్నిఅన్నా—వ్యక్తిమిగా, స్వతంత్రంగా ఆలోచించి అనలేవు. ఎంచేతంటే సుడిగుండాలు నిండిన ప్రవాహంలో దిక్కు తెలియక కొట్టుకుపోతున్న తరంగం నువ్వు—"

"మీరు చెప్పిన మాట నిజమండీ హరనాథంగారూ !" అంటూ వచ్చి చేరిన వేదవకుమారి

వైపు 'ఆ ప్రవాహంలోని సుడిగుండం నువ్వు—' అన్నట్టు చూశారు హరనాథం ఆ ప్రక్కనేవున్న పళనిసామి కిది అందలేదు.

"ఆడిన మాట తప్పిన—"అన్న పద్యానికి స్వరాలు వేసి పాడేస్తున్న తమ్ముడి దగ్గరకు వెళ్లింది వసుంధర.

"అయ్య బాబోయ్....ఏమండోయ్....దీని తాడు తెగా ! మిమ్మల్నే.....పడిపోతున్నానరోయ్...."

"అబ్బబ్బ .ఏవిటే సిగోలా—" 'ఈ కాలవు' వాళ్ళమీద దాడిని తాత్కాలికంగా వాయిదావేసి హరనాథం వెనక్కు రావలసి వచ్చింది

"గోలేమిటండీ—గోల ! పార్వతీపతే ! ఇది విన్నావా ! లలితమ్మతల్లీ ! ఇక్కడో ప్రక్క నేనేమో చావు బ్రతుకుల్లోవుంటే మీరా వేదకుమారితో కులాసాగా ."

"ఛీ ! నోరు మూసుకో—ఎవరయినావింటే నవ్వి పోగలరూ"— పది మైళ్ళలో తొమ్మిదింటిని దాటారు

"వేదకుమారిగారూ ! ఈ రోడ్డుమీద మన కారుదావుంటే ఎట్లా పోవును తెలుసునా !!"

" !! సికు కారుందేవిటి—?"

'తొమ్మిది వేలు పెట్టి కొంటిని ..వేగంలో పంచకల్యాణి దా!"

---

భార్య—క్రిందటి జన్మలో బంగారుపూలు పూజచేశాను. కాబట్టి మీలాంటి భర్తదొరికే అదృష్టం పట్టింది నాకు!

భర్త—అలాగా!

భార్య—మీ కెంత ఓర్పుం దండీ!

భర్త—ఓహో!

భార్య—సంసారంలోని బరువు అవలీలగా మోస్తున్నారండీ!

భర్త—ఆహా!

భార్య—మీ రెంత దృఢ కాయులండీ!

భర్త—అల్లాగా!

భార్య-మీగు నా కెంతో...

భర్త—ఆపు ఆపు! అసలే ఓపికలేని దానివి. కంఠశోష దేనికి? 'గాడిదా' అని ఒక్క మాటంటే చాలదూ!

—బి. ఆర్. మూర్తి (చిలకలపూడి)

---

"అబ్బా !!! మరి యాత్రలకు మీ ఆవిడను తీసుకురాలేదేం ?"

"హిహిహిహి నాకుదా .హిహి. కల్యాణం కాలేదు...."

" .....?"

"సాధారణమయిన ఆడపిల్లలమీద నాకు మనసు లేదు—"

"మీ అమ్మనాన్నలు—"

"ఈ పూరా ప్రపంచంలో నాకు ఎవ్వరూలేదు. నే నొక్కడినేదా !"

"అయ్యో పాపం !"

"ఎంత చల్లటి మాట అంటిరండి !....ఎంత డబ్బుండి ఏమి సుఖం ! 'మన' మనిషి అని ఒక రుండి తీరవలె ..."

"నిజమే—" అని నిట్టూర్చింది వేదకుమారి.

"పాపం....మీరుకూడాఒంటరిగావుంటిరేమో—"

"మా తమ్ముడొక్కడే వున్నాడండీ—వాడిని కాలేజి చదివిస్తున్నానూ—"

"ఎంత గొప్ప మనిషి మీరు వేదకుమారీ !"....

.. "అబ్బాయిగారూ !. దిగండి ఇదే కామరాజు పేట అదిగో ఆ గుడి ప్రక్కనే ఆగుతుంది విధుర వెళ్లే బస్సు" అన్నాడు చక్రవర్తి ఎక్కిన గుర్రం లాలూకు మనిషి ।

ఒక్క దూకులో క్రిందకు దిగి ప్రక్కనేవున్న గుట్టమీదికి ఎక్కసాగాడు చక్రవర్తి.

—కాళ్ళు పట్టుకుంటూ కాలబడింది వెంకట నరసమ్మ. ఇసకమీద. . "అమ్మయ్య. ఇవి నాకాళ్ళేనా లేకపోతే కట్టెలో ..ఏమండోయ్ ఇదిగో మీరుఇంకా ఆ టీచరమ్మ మొహంవైపు చూస్తారేం?"

"నీకింకా ఆడగుణం పోలేదే నరుసూ !" అన్నారు హరనాథం— నెరసిన మీసాలక్రింద నవ్వుతూ

"అయ్యో ! అయ్యగారి రాచపాలెం కథ మరిచి పోగలముటండీ . "

"అవి చిన్న తనపు రోజులు నరుసూ "

"ఆ ఆ. వాళ్ళందరూ ?"

"ఆ తోటలోకో, గుళ్లోకో వెళ్ళినట్టున్నారులే "

—తోటలో

"అయితే రేపుదా మనం కలిసి మా పూరు పూడ్చి, అక్కడ ఆస్తినంతా డబ్బుగా మార్చివేసి—మీ వూరికి వచ్చేస్తాము ."

"మరి మీ తెలుగు కూడా మార్చివేయాలి !"

"వేదా! నువ్వుదా మార్చు మీ—!"

—ఆలయంలో.

" . .ఏడడుగులు కలిసి నడిస్తే చాలంటారు వసూ !"

"తమ్ము డేమయ్యాడో—?"

"నాన్నగారితో చెప్పనా—?"

"తన విమర్శలను వ్యతిరేకించే వారిని నాన్న గారు "

"అబ్బే అదేం మాటండీ ! మన ప్రాచీన నాగరికత భారతకన్న—ఛీఛీ—భాచీనప్రాగరకత—ఛీ మన ప్రాచీన భారత నాగరకతకన్న, ఉత్తమమైనదీ, ఉత్కృష్టమైనదీ ఎక్కడుందండీ ?—"

నవ్వుతున్న కళ్ళెత్తి చూసింది వసుంధర. ఆ చూపులు రెక్కలు కాగా విష్ణు విహంగమయ్యాడు. ★



* కుమారి మాత్రలు *
బహిసు సమయంలో
అనేక బాధలు పడే
స్త్రీలకు బాధలన్నీ తొల
గించును సాదా : రు. 8
స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులో నే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

నమ్మకమైన
దంపుడుబియ్యం
«శ్రీ విజయ»
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం.704


పెప్సు గొంతు మరియు
గుండె
బిళ్లలను
మీరు
సేవించేయడల
మీ దగ్గు త్వరితంగాపోవును
పెప్సును చప్పరించి, నొప్పిని నివారించే దర్యాను జరుపునట్టి అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్సు తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
ఇ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-55-TE

సోల్ ఏజంట్లు, గంగా & కంపెనీ,
86, నైనప్ప నాయుక్ వీధి. మద్రాసు-8